**పత్రికా ప్రకటన** **తేది.23.08.2017.**

**సూర్యారావు పేట పోలీస్ స్టేషన్ పరిధిలో సెల్‌ఫోన్స్ దొంగతనానికి పాల్పడిన నిందితుని అరెస్టు**

**అతని వద్దనుండి రూ.30 వేలు విలువ చేసే సెల్‌ఫోన్స్ స్వాధీనం**

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు సిసిఎస్ పోలీసులు అనుమానిత వ్యక్తులపై గట్టి నిఘాను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.23.08.2017న సి.సి.యస్. పోలీసులకు అందిన సమాచారం మేరకు విజయవాడ, ఎన్.టి.ఆర్ కాంప్లెక్స్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది.

సూర్యారావు పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో కోకా సంజీవరావు వీధిలోని పురుషుల హాస్టల్ నందు ఉంటూ తన తోటి విధ్యార్ధుల యొక్క రెండు సెల్‌ఫోన్లను దొంగిలించినట్లు వెల్లడి కావడంతో ముద్దాయిని అరెస్టు చేసి అతని వద్ద రెండు సెల్‌ఫోన్స్ స్వాధీనం చేసుకోవడమైనది.

విచారణలో ప్రకాశం జిల్లా, ఒంగోలు, కరువాది గ్రామానికి చెందిన దేవరపల్లి శ్రీరామ్ (21 సం॥) బీటెక్ పూర్తి చేసి ప్రస్తుతం విజయవాడలో సూర్యారావు పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని శ్రీదర్ సి.సి నందు బ్యాక్ కోచింగ్ నిమిత్తం వచ్చి, కోక సంజీవ రావు వీదిలోని పురుషుల హాస్టల్ నందు ఉంటూ తనతో పాటు ఉండే తన తోటి విద్యార్ధుల అప్పో-1, శ్యాంమ్‌సంగ్-1 సెల్‌ఫోన్‌లను ఎవరికి అనుమానం రాకుండా దొంగిలించి వాటిని ఈ రోజు ఎన్.టి.ఆర్ కాంప్లెక్స్ వద్ద అమ్మెనిమిత్తం ఇక్కడ అనుమానంగా తిరుగుతుండగా సి.సి.యస్. పోలీసువారు అనుమానం మీద అదుపులోకి తీసుకుని విచారించగా విచారణలో రెండు సెల్‌ఫోన్‌లు దొంగిలించినట్లు వెల్లడికావడంతో అతని వద్దనుండి 30,000/-ల విలువ చేసే అప్పో-1, శ్యాంమ్‌సంగ్-1 సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.23.08.2017న సి.సి.యస్. పోలీసులకు అందిన సమాచారం మేరకు ఎన్.టి.ఆర్ కాంప్లెక్స్ వద్ద అనుమానాస్పదంగా ఉన్న దేవరపల్లి శ్రీరామ్ (21 సం॥) అరెస్ట్ చేసి, అతని వద్దనుండి 30,000/-ల విలువ చేసే అప్పో-1, శ్యాంమ్‌సంగ్-1 సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

-- xx --